# INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS | ISSN: 2320 - 2882

*An International Open Access, Peer-reviewed, Refereed Journal*

Certificate of Publication

IJCRT | ISSN: 2320-2882 | IJCRT.ORG

The Board of

International Journal of Creative Research Thoughts

Is hereby awarding this certificate to

**Dr. G. Venkata Ramana**

In recognition of the publication of the paper entitled

**ADHUNIKA KALAM KANNA DRUSYA KAVYAM KANYASULKAM**

Published In IJCRT ( www.ijcrt.org ) & 7.97 Impact Factor by Google Scholar

Volume 10 Issue 10 October 2022 , Date of Publication: 20-October-2022

UGC Approved Journal No: 49023 (18)

International Journal of Creative Research Thoughts(IJCRT) ISSN 2320-2882 IJCRT

EDITOR IN CHIEF

PAPER ID : IJCRT2210301

**Registration ID : 226622**

**Scholarly open access journals, Peer-reviewed, and Refereed Journals, Impact factor 7.97 (Calculate by google scholar and Semantic Scholar | AI-Powered Research Tool) , Multidisciplinary, Monthly Journal**

**INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS | IJCRT**

*An International Scholarly, Open Access, Multi-disciplinary, Indexed Journal*

**Website: www.ijcrt.org | Email id: editor@ijcrt.org | ESTD: 2013**

IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

**Ref No : IJCRT/Vol 10/ Issue 10/ 301**

**To,**
**Dr. G. Venkata Ramana**

**Subject:** Publication of paper at International Journal of Creative Research Thoughts.

Dear Author,

With Greetings we are informing you that your paper has been successfully published in the International Journal of Creative Research Thoughts - IJCRT (ISSN: 2320-2882). Thank you very much for your patience and cooperation during the submission of paper to final publication Process. It gives me immense pleasure to send the certificate of publication in our Journal. Following are the details regarding the published paper.

| | | |
|---|---|---|
| About IJCRT | : | Scholarly open access journals, Peer-reviewed, and Refereed Journals, Impact factor 7.97 (Calculate by google scholar and Semantic Scholar \| AI-Powered Research Tool) , Multidisciplinary, Monthly, Indexing in all major database & Metadata, Citation Generator, Digital Object Identifier(DOI) \| UGC Approved Journal No: 49023 (18) |
| Registration ID | : | IJCRT_226622 |
| Paper ID | : | IJCRT2210301 |
| Title of Paper | : | ADHUNIKA KALAM KANNA DRUSYA KAVYAM KANYASULKAM |
| Impact Factor | : | 7.97 (Calculate by Google Scholar) \| License by Creative Common 3.0 |
| Publication Date | : | 20-October-2022 |
| DOI | : | http://doi.one/10.1729/Journal.31910 |
| Published in | : | Volume 10 \| Issue 10 \| October 2022 |
| Page No | : | c535-c540 |
| Published URL | : | http://www.ijcrt.org/viewfull.php?&p_id=IJCRT2210301 |
| Authors | : | Dr. G. Venkata Ramana |
| Notification | : | UGC Approved Journal No: 49023 (18) |

Thank you very much for publishing your article in IJCRT.

International Journal of Creative Research Thoughts ISSN 2320-2882 IJCRT (IJCRT)

Editor In Chief
International Journal of Creative Research Thoughts - IJCRT
(ISSN: 2320-2882)

Indexing Google scholar ISSN Microsoft Academic ResearchGate Academia.edu RESEARCHERID MENDELEY Semantic Scholar CiteSeerX SSRN .docstoc Google Scribd. OPEN ACCESS publons DOIONE

An International Scholarly, Open Access, Multi-disciplinary, Monthly, Indexing in all major database & Metadata, Citation Generator

Website: www.ijcrt.org | Email: editor@ijcrt.org

IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# ఆధునిక కాలం కన్న దృశ్య కావ్యం – కన్యాశుల్కం

**Dr. G. Venkataramana**
**Lecturer in Telugu**
**S. Ch. VPMR Govt. Degree College**
**Eluru Dt. AP- PIN-521301**

**పరిచయం :**

కన్యాశుల్కంలో రెండు మేరు పర్వత శిఖరాలు గిరీశం మధురవాణిలు.ఆ రెండు పర్వతాలను అల్లుకొని ఉన్న వృక్షాల్లాటి పాత్రలు మరికొన్ని.నిజానికి ప్రస్తుతం ఆనాటి కన్యాశుల్క సమస్యలు ఒకవేళ నేడు లేకపోవచ్చు కానీ, నేడు కడుపులోని పిండం అమ్మాయి అని తెలియంగానే నలిపేస్తున్నారు.అబార్షన్ చేయిస్తున్నారు.కొన్నాళ్లుఇలాగే చేస్తూపోతే తప్పకుండ ఇదే సమస్య పునరావృతమవుతుందనడంలో సందేహంలేదు.మళ్ళీ ఆడపిల్లల్ని డబ్బులిచ్చి కొనుక్కునే పరిస్థితి రావచ్చు.

సమాజంలో ఆడపిల్లలపట్ల,స్త్రీలపట్ల మగవారి ప్రవర్తనతీరు,ఆలోచనావిధానం, అవగాహన, గౌరవపద్ధతి కాలానుగుణంగా అన్నీ మారాల్సిన అవసరం ఉంది. సాహిత్యం మనకు ఇలాంటి విషయాల్ని నేర్పాలి.కన్యాశుల్కం ఇదే పని చేసింది.కాబట్టి ఇందులో గిరీశం, మధురవాణి, వాళ్ళచుట్టూ అల్లికొని ఉన్న చిన్న చిన్న పాత్రల ద్వారా అయన పలికించిన శక్తివంతమైన డైలాగ్స్ ని **పునశ్చరణ తరగతుల్లో** మల్లోకసారి పునశ్చరణ చేస్తే బావుంటుందనే ఉద్దేశ్యంతోనే ఈ పత్రాన్ని రాయటమైంది.

**ఇతివృత్తం :**

నాటకంలో అగ్నిహోత్రావధాన్లు తన చిన్న కుమార్తెకు చిన్నతనంలోనే ధనాశతో కన్యాశుల్కం తీసుకుని ముసలివాడైన లుబ్ధావధాన్లకు రామప్పంతులు మధ్యవర్తిత్వంతో పెళ్ళిచేయ నిశ్చయిస్తారు. తన మేనకోడలికి ఆ అవస్థ తప్పించేందుకు అగ్నిహోత్రుని బావమరిది కరటకశాస్త్రి గుంటూరు శాస్త్రులుగా పేరుమార్చుకుని రామప్పంతులు వద్ద ఉంటున్న సహృదయురాలైన సానిమనిషి **మధురవాణి** సాయంతో తనశిష్యుడికి ఆడవేషంవేసి లుబ్ధావధాన్లుకు పెళ్ళిచేస్తారు.గుంటూరుశాస్త్రి, మారువేషంలోని శిష్యుడు కన్యాశుల్కంతో, నగలు బట్టలతో తర్వాత పారిపోతారు.

గిరీశం అగ్నిహోత్రావధాన్లు మొదటి కుమార్తె, విధవరాలయిన బుచ్చెమ్మను మాయచేసి లేవదీసుకుని పోతాడు.వీటన్నిటితో జరిగిన గలభాలో లుబ్ధావధాన్లు, అగ్నిహోత్రావధాన్లు దావాలు తెస్తారు. నిజాయితీపరుడు, సంఘసంస్కర్త అయిన సౌజన్యరావు పంతులు ఈ సమస్యను పరిష్కరిస్తాడు. మధురవాణి సౌజన్యరావు పంతులుకు గిరీశం నిజస్వరూపం తెలియజేయగా, అతనితో బుచ్చెమ్మ పెళ్ళి తప్పించి శరణాలయానికి పంపడంతో **'డామిట్ కథ అడ్డం తిరిగింది'** అనే చివరి మాటతో నాటకం ముగుస్తుంది.

**పాత్రచిత్రణ :**

**ఏ** నాటకానికైనా ప్రాణాలు పాత్రలే. ఈ నాటకంలోని పాత్రలు సజీవంగా ప్రకాశిస్తూంటాయి. ఒక పాత్ర మరొక పాత్రతో పోటీ పడుతూంటుంది. ఇవి మన సమాజంలో నిత్యం మనకు కనిపించే పాత్రలే. రామప్పంతులు వంటిదగాకోరులు,స్వార్థపరులు,గిరీశంలాంటి బడాయికోరులూ మాటకారులు, అగ్నిహోత్రావధాన్లులాంటి ధనాశాపరులు, సంస్కర్తలకి కూడా బుద్ధి చెప్పగల మధురవాణి వంటి సమయోచిత ప్రజ్ఞగల స్త్రీలు నేటి సమాజంలో అడుగడుగునా కన్పిస్తారు.

నాటకంలో వైవిధ్యం,సహజత్వం గల పాత్రపోషణ వల్ల నాటకం నేటికీ సజీవంగా నిలిచి ఉంది. కన్యాశుల్కం నాటకంలో ఎవరి ప్రవృత్తికి తగ్గట్టుగా ఆయా పాత్రలకు పేర్లు పెట్టడం గురజాడ చతురతకు నిదర్శనం. లుబ్ధావధాన్లు,కరటక శాస్త్రి,మధురవాణి,గిరీశం,పోలిశెట్టి,వెంకటేశం,సిద్ధాంతి వంటి పేర్లకు తగ్గట్టే వారి ప్రవర్తనకూడా అలాగే ఉంటుంది. సౌజన్యరావు పంతులు వంటి సౌజన్య మూర్తి వంటి న్యాయవాదులు కూడా ఉంటారు. నిరంతరం మధువు, గంజాయి వంటి వాటితో కాలక్షేపం చేసే బైరాగులు అప్పుడే కాదు, నేడూ మనకు దర్శనమిస్తారు. నాటి కన్యాశుల్కంలోని పాత్రలన్నీ నేటికీ వివిధ వ్యక్తుల్లో సజీవంగానే ఏదో రూపంలో మనకు కనిపిస్తుంటాయి.కవిక్రాంత దర్శి అంటారు.అన్ని కాలాల్లోని విషయాలు దర్శించే శక్తి రచయిత /కవికి ఉంటుంది.

## గిరీశం :

గిరీశం కన్యాశుల్కం నాటకంలో గురజాడ అప్పారావు సృష్టించిన ఒక కాల్పనిక పాత్ర.ఈయన విజయనగరంలో చేసిన అప్పులు, తప్పులు చుట్టుముట్టడంతో తన శిష్యుడు వెంకటేశానికి చదువుచెప్పే మిషతో అతని ఊరైన కృష్ణరాయపుర అగ్రహారానికి వెళ్తాడు. అక్కడ బాల్యవివాహం వల్ల వైధవ్యంతో కాలం గడుపుతున్న వెంకటేశం అక్క బుచ్చమ్మను ప్రేమలోకి దింపి పెళ్ళాడదామని, తద్వారా రకరకాలుగా డబ్బు, ఆస్తి కలిసివస్తుందని ఆమెను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తాడు.

బుచ్చమ్మ చెల్లెలికీ ముసలివాడితో పెళ్ళిచేయబోగా, దాన్ని తప్పించేందుకు అని వంక పెట్టి బుచ్చమ్మను తీసుకుపోతాడు. విజయనగరంలో సంస్కర్త, న్యాయవాది అయిన సౌజన్యారావు పంతులు వద్ద వినయం నటించి నమ్మిస్తాడు. ఇతను మొదట్లో ఉంచుకున్న మధురవాణి బండారం బయటపెట్టడంతో కథ అడ్డం తిరుగుతుంది.

చిన్నా చితకా నేరాలు, మీద పడి తన్నడాలు, అప్పులు ఎగ్గొట్టే ఒక నేరపూరిత, దగుల్బాజీ మనస్తత్వం గల వ్యక్తికి ప్రతీక. మాటలు చెప్పి మభ్యపెట్టేందుకు తప్ప ఉద్యోగం చేయగలిగేంత చదువు చదివినవాడు కాడు. కానీ హైదరాబాద్ నవాబు నెలకు వెయ్యి హాళీ సిక్కాలిస్తామని హమేషా తమతో ఉండమని పిలిచారని చెప్పుకు తిరుగుతూంటాడు.దొంగ పెద్దమనుషులకు ప్రతీక ఈ పాత్ర.

**గిరీశం ద్వేషించదగిన పాత్ర కాదు. అలాగే నెత్తిన బెట్టుకుని పూజించ దగిన వాడు కాదు. ఒక్కోసారి కోపం, ఒక్కోసారి విసుగు కలిగిస్తాడు**.-కె.వి.రమణారెడ్డి,గురజాడ వారి గిరీశం,నాట్యకళ,మే 1971.

## గిరీశంలెక్చర్స్ లో ఫేమస్ డైలాగ్స్

### 1."పేషన్స్ ఉంటేనే గాని నెగ్గలేం"

ఇది రిచర్డ్ చెప్పాడని అంటాడు గిరీశం. పేషన్స్ అంటే సహనం/ఓపిక అని అర్థం. ఈ ఆధునిక కాలంలో మనిషి కి ఏ మాత్రం సహనం ఉండదు. విద్యార్థికి ఒక గంట పాఠం వినే ఓపిక ఉండదు.కొంతమంది కి పాఠం చెప్పే ఓపిక ఉండదు. అయినా అందరికన్నా పైకి నెగ్గుకురావాలనుకుంటాం.

### 2.నాతో మాట్లాడ్డమే ఒక ఎడ్యుకేషన్

నిజంగా మాట్లాడటమే ఒక ఎడ్యుకేషన్.అందుకే ఇప్పుడు మనం కమ్యూనికేటివ్ స్కిల్స్ కోసం ప్రత్యేక తరగతుల్లో నేర్చుకోవాల్సిన పరిస్థితి. విద్యార్థులకు ముందు మాట్లాడటం రావాలి. ముందు ఉపాధ్యాయులంగా మనం బాగా మాట్లాడగలగాలి. అదే పిల్లలకు నేర్పగలం. ఒకడు బాగా మాట్లాడుతుంటే వాన్ని చూసి మనమందరం "వీడు మాటల్తో బతికేస్తాడు రా " అని అంటాం. మాటలే బతుకునిస్తాయి.

**3.ఒపీనియన్స్ అప్పుడప్పుడు చేన్జి చేస్తూంటేగాని పొలిటీషియన్ కానేరడు**

నేటి రాజకీయ నాయకులకు వ్యవస్థ కు అక్షరం సాక్ష్యం ఈ మాటలు. ఒక్కో నేత ఎన్ని పార్టీలు మారతాడో. కేవలం అధికారం కోసం. ఏ పార్టీ అధికారం లోకి వస్తే ఆ పార్టీ లోకి మారటం స్కూల్ లో పిల్లలు చేరినంత ఈజీ అయిపోయింది.ఎందుకని ప్రశ్నిస్తే అధికార పార్టీ తో కలసి పని చేయకపోతే అభివృద్ధి కుంటుపడుతుందంటారే కానీ అధికారం కోసమే ధైర్యంగా నా ఒపీనియన్ (అభిప్రాయం ) మార్చుకున్నామని చెప్పరు. నాయకులు మాటలు ప్రతిపక్షంలో ఒకలా మాట,అధికారంలోకి వచ్చాక మరోలా చెప్పడం అలవాటైపోయింది.

**4.పొగత్రాగని వాడు దున్నపోతై పుట్టున్:**

అంటే పొగ త్రాగమని ప్రోత్సహిస్తున్నట్లు ఉందీమాట. ప్రోత్సహించక పోయినా నేటి యువత సులభంగా దీనికి అలవాటు పడుతున్నారు. ముందు టీచర్లు సిగరెట్ తాగటం మానెయ్యాలి. మందు కూడా మానెయ్యాలి. కళింగాంధ్ర ప్రాంతం వారికీ చుట్ట కాల్చడం మహా సరదాగా ఉండేది ఆ రోజుల్లో. ఈ రోజుల్లో కూడా...మధుర వాణి చెప్పినట్టు గురువుల ఉపదేశం గురువులే మరువకూడదు అనేది మనందరం కూడా ఒక జీవిత కాలం గుర్తు పెట్టుకోవాల్సిన అంశం

**.5.ది ఇలెవెన్ కాజెస్ ఫర్ది డీజనరేషన్ ఆఫ్ ఇండియా:**

**గిరీశం** పూనాడక్కన్ కాలేజీలో చదువుతున్నప్పుడు మూడుగంటలు వక్కబిగిన ఈ అంశంపై లెక్చరిచ్చేసరికి ప్రొఫెసర్లు డంగైపోయినారని వెంకటేశంతో అంటాడు.మహాకవి గురజాడ గిరీశంతో చెప్పించినట్టు ఇండియా డీజెనరేషన్‌కు కారణాలు పదకొండే కాదు.సవాలక్ష కారణాలున్నాయి.వాటిలో జనం గుర్తించనిదీ,ఇప్పటికీ అవగాహనలేనిది జన్యులోపమని పత్తి సుమతి గారు పేర్కొన్నారు

తరతరాలుగా కొనసాగుతున్న జన్యు విధ్వంసం.ఒకే రక్త ఘోష, ఒకే కుల ఘోష., జవం, జీవం, శౌర్యం, మేథ, పట్టుదల గల జన్యువు తరం నుండి తరానికి సంక్రమించకుండా చేసిన మూఢత్వం, కులం,మతం, ప్రాంతం, ఆస్తికలబోసిన మూఢాచారంనిరుద్యోగం, పేదరికం మొదలైనవాటన్నిటిని కారణాలుగా చెప్పవచ్చు.

**6.ఆత్మానుభవం అయితేనే గాని తత్త్వం బోధపడదు:**

ఏదైనా గాని, మనిషికి అనుభవం అయితే గాని జ్ఞానం రాదు. జ్ఞానం వచ్చాక గాని తత్త్వం బోధపడదు.సరళంగా ఓ వేదోపనిషత్సారాన్ని ఈ వాక్యంలో పొదిగించారు గురజాడ. కొంతమంది ఎంత చెప్పినా మంచిచెడుల్ని వినవే వినరు.దెబ్బలు తగిలాక, నొప్పి తెలిశాక అప్పుడు అర్థం చేసుకుంటారు.అందుకే ఎవరికైనా ఆత్మానుభవం కావాలి. వట్టి మాటలు పనికిరావు.అలా అంటే మళ్ళీ గిరీశం మనవాళ్ళు ఉట్టి వెధవాయిలోయ్ అని ఇంకో లెక్చర్ ఇస్తాడు.ఎందుకంటే ఎన్ని లెక్చర్ లు ఇచ్చినా.... మారరని తన ఉద్దేశ్యం.

**7.ప్రమాదాల్తప్పించుకోవడమే ప్రజ్ఞ:**

ఇక్కడ పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థి వెంకటేశం ఎలా తప్పించుకోవాలని చూస్తుంటాడు. వెంకటేశం పరీక్ష ఫెయిల్ అయినందుకు, వాళ్ళ నాన్న తనని కొడతాడని బాధపడుతూ ఉన్నప్పుడు గిరీశం వెంకటేశానికి ఇచ్చిన సలహా.ప్రమాదాల్ని తప్పించుకోవడమే ప్రజ్ఞ అంటాడు.నిజానికి ఇక్కడ పరీక్షలు సంగతటుంచితే, జీవితంలో వచ్చే ప్రమాదాల్ని, ఎదురయ్యే ప్రమాదాల్ని తెలివిగా, వివేకంతో తప్పించుకోవాలి. పాత్రల్ని వాటి వ్యక్తిత్వాలను పక్కనపెట్టి ఆలోచిస్తే కొంత విషయం బోధ పడి ప్రజ్ఞ వస్తుంది.

**8.అన్ఫార్చునేట్ బ్యూటిఫుల్ యంగ్ విడో... మై హార్ట్ మెల్ట్....**

బుచ్చమ్మ అందాన్ని చూసి గిరీశం అన్న మాటలివి. ఎంత సేపు మనం గిరీశాన్ని బుచ్చమ్మను వంచిస్తున్నాడనో లేదా మాటల్తో పడేస్తున్నాడనో అంటాం కానీ, గిరీశం ఒక గ్రేట్ లవ్ ఎక్స్‌ప్రెస్సేర్ అని మాత్రం ఒప్పుకోం.వెంకుపంతులి కోడలికి లవ్ లెటర్ రాసిన సంగతి అటుంచితే, గిరీశం అనే ఈ మాటలని ఎన్ని సార్లు ఎంత మంది మీద ప్రయోగించలేదు మనం.ఒప్పుకోవాలంటే ధైర్యం చాలదు.మై హార్ట్ మెల్ట్...ఇదైతే లెక్కేలేదు. అంతే కాదు గురజాడ ఆంగ్ల సాహిత్యం చదువుకున్న వాడు.ఇంగ్లీష్ చదువులు కోసం ఇపుడు ఎంత ఆరాటమందరికి.గురజాడ అప్పటికే వెంకమ్మ పాత్రద్వారా ఇంగ్లీష్ చదువు ప్రాధాన్యతను చెప్పించాడు.

**వెంకటేశం వచ్చి రాని ఇంగ్లీష్ లో మాట్లాడితే చూసి సంబరపడిపోతుంది.**

**9.అడగ్గానే ఇస్తే వస్తువు విలువ తగ్గిపోతుంది :**

విడోమీద గిరీశం ఒక పోయెమ్ రాసి ఉంటాడు.దాన్నివ్వలేదేమని వెంకటేశం ప్రశ్నించినప్పుడు గిరీశం దాన్నివ్వకుండా ఈ మాట అంటాడు.నిజమే. ఏదైనా ఒక వస్తువు మనదగ్గరుందని తెలిసి, ఎవరైనా ఇవ్వమని అడిగితే వెంటనే మనం ఇవ్వము. దాస్తాము. లేదని చెబుతాము. ఒకవేళ ఇస్తే వెయ్యి జాగ్రత్తలు చెప్పి ఇస్తాము.పైగా అడగ్గానే ఇస్తే ఆ వస్తువువిలువ తగ్గిపోతుందని లెక్కరిస్తాం.ఇదెంత సజమైన విషయం.

**10.మన పుస్తకాలు బూజెక్కించి మనం చెడుతున్నాం:**

ఈ మాటలు ఏ తరం వారికైనా ఇట్టే సరిపోతాయి.మనం పుస్తకాలు చదవాల్సినన్ని చదవము. చదవాల్సిన విధానంలోనూ చదవము. అన్నీ సొరుగుల్లో బూజు పట్టి ఉంటాయి.మన జ్ఞానమంతా ఇంగ్లీష్ వాళ్ళు కొల్లగొట్టుకుని వెళ్లిపోయారని వాపోతాడు. అందుకే మనవాళ్ళని ఉట్టి వెధవాయలోయ్ అని నిర్భయంగా అనగలిగాడు గురజాడ గిరీశం ద్వారా.

**ఇంకా కొన్ని గిరీశం ప్రముఖమైన డైలాగ్స్:**

"తొందరపడి హాజీ సాహెబు తురకల్లో కలసిపోయాడన్నట్లు,
రత్నం లాంటి విలువైన ఆడమనిషి దొరికితే తప్పకుండా పెళ్లాడవలసిందే,
కుంచం నిలువుగా కొలవడానికి వీలులేనప్పుడు,తిరగేసైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి,
లెక్చర్లు ఎంత సేపూ సిటీల్లోనే గాని పల్లెటూళ్ళలో ఎంతమాత్రం పనికిరావు,
నేనే దాని హజ్బన్డై ఉంటే నిలబడ్డపాట్ననీ తండ్రిని రివాల్వర్తో షూట్ చేసి ఉందును,
నాదగ్గరచదువుకున్నవాడు ఒహడూ అప్రయోజకుడు కాలేదు,
ట్రూ రిపెంటేన్స్ కు ట్వంటీ ఫోర్ అవర్స్ చాలదా అండి?
డామిట్ కథ అడ్డం తిరిగింది. " లాంటి పవర్ ఫుల్ డైలాగ్స్ ను గురజాడ గిరీశం ద్వారా పలికించాడు.

## మధురవాణి:

**నాటకంలోని రెండవ ముఖ్య పాత్ర "మధురవాణి". ఈ**మెలో అసాధారణత, పరిణామం, శీఘ్రప్రగతీ, సమయస్ఫూర్తి, సహాయగుణం **క**న్పిస్తాయి. మొదట్లో సామాన్య వేశ్యగా పరిచయమయ్యే మధురవాణి, నాటకం ముగిసేసరికి గొప్ప మనిషిగా రూపు దిద్దుకుంటుంది.రామప్పంతులు తన బుగ్గ గిల్లినప్పుడు, "మొగవాడికైనా ఆడదానికైనా నీతి ఉండాలి. తాకవద్దంటే చెవిని బెట్టరు గదా" అని మందలించడంలోనే ఆమె మనసుఏంటో మనకు అర్ధమవుతుంది.

వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, పట్టుదలను ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ కోల్పోని మనో నిబ్బరం విమర్శనాజ్ఞానం, విశ్లేషణ కలది. ఎదుటి వాళ్ళగురించి ఎక్కువగా ఆలోచిస్తుంది. తృతీయాంకంలో రామప్పంతులు పైన పటారం లోన లొటారం అని పసిగడుతుంది. ఇతర వేశ్యలు ధనం గుంజాలని చూస్తూంటే, మధురవాణి తనని ఉంచుకున్నవాడు బాగు పడాలనీ, అదే తనకు ఎక్కువ గొప్పనీ చెబుతుంది.ఆమె సంస్కారవతి. తన పరిసరాల్లో దురాచారాల్ని సహించదు. కన్యావేషంలో ఉన్నశిష్యుణ్ణి లుబ్ధావధానికి కట్టబెట్టి, సుబ్బి పెళ్ళి తప్పించడంలో ఆమె వ్యూహాశక్తి, ఎత్తుకు పై ఎత్తు ఎలా వేస్తుందో మనకి తెలుస్తుంది.

ఆరవ అంకంలో మధురవాణి సంఘం మీద దాడి చేస్తుంది. స్త్రీస్వాతంత్ర్యోద్యమానికి మధురవాణి పాత్ర నాందిగా చెప్పవచ్చు. పొరుగువారికి సాయపడుతూ, ఈ పాపపు లోకంలో కూడా మంచి ఉందని నిరూపించిన త్యాగజీవి మధురవాణి. ఈ పాత్ర ఒక్కొక్క సారి నాటక పరిధిని దాటిపోయి విశ్వరూపాన్ని చూపిస్తుంది. డబ్బు గడించి దానిపై వ్యామోహం లేకుండా ప్రేమకోసం పరితపించే పాత్ర మధురవాణి. "కాపు మనిషినై పుట్టి మొగుడి పొలంలో వంగ మొక్కలకూ, మిరప మొక్కలకూ దోహదం చేస్తే యావజ్జీవం కాపాడే తన వాళ్లైనా ఉందురేమో" అనుకోవటంలో ఈ పాత్రలో పరివర్తన కనిపిస్తుంది. దీన్ని

గురజాడ హఠాత్తుగా కాకుండా,తనలో క్రమంగా వచ్చిన మార్పుగా చిత్రించడంలో తన కళాప్రతిభ, సహజత్వం, సౌందర్యం చూపించారు.

**మధురవాణి మధుర వాక్కులు కొన్ని**

**1.మొగవాడికయినా ఆడదానికయినా నీతి ఉండాలి.తాకద్దంటే చెవిని బెట్టరు కదా?**

రామప్పంతులు తొలిసారి మధురవాణి కి డబ్బులిస్తూ తాకబోతే అతనికి చివాట్లు పెడుతుంది. వృత్తి రీత్యా వేశ్య అయియుండి కూడా ఉత్తమ నీతి కల మనిషి మధురవాణి.

**2.డబ్బు తేని విద్య దారిద్ర్య హేతువ. ఈ వూళ్లో నారదుడు వచ్చి పాడినా నాలుగు దమ్మిడీలివ్వరు.**

మనం చదువుకున్న చదువు మనకు కూడు పెట్టాలి.లేకుంటే ఆ చదువు వ్యర్థం.ఈనాడు తెలుగు చదువుకుంటే ఎంత కష్టమో, ఉద్యోగాలు రాక పెళ్లి కాక ఎంత బాధపడతామో అ దినాల్లో సంగీతం విలువ లేని విద్యగా ఉండేది. ఎంత మధురమైన సంగీతాన్నందించినా ఒక రూపాయి డబ్బులివ్వరు. దయతలచరు.

**3.బుద్ధికి అంతా అసాధ్యమే.. డబ్బుకి ఎక్కడా అసాధ్యం లేదు**.

బహుశా ధనమేరా అన్నిటికి మూలం అనేదానికి ఈ మాట మూలమేమో. డబ్బుకి ఎక్కడా అసాధ్యం ఉండదు. చాలా పనులు డబ్బు వల్ల పూర్తి అవుతాయి.బుద్ధికి మాత్రంఅన్నీ అసాధ్యం గానే కాబాపడతాయి. ఇలాంటిదే "నేను నిజానికి అంటున్నాను. గడ్డి గాడిదలు తింటాయి. మనుషులు తినరు" అనే మాటకూడా. బుద్ధి లేని పని చేసావు. గడ్డి తింటావా అన్నం తింటావా అనడుగుతారు ఏదయినా తప్పు చేస్తే పెద్దలు.అందుకే మధురవాణి ద్వారా 'గడ్డి తినే గాడిద కూడా బుద్ధి లేని పని చేయనప్పుడు అన్నం తినే మనుషులం మనం చేయకూడదు కదా' అనే సందేశాన్ని ఇప్పిస్తాడు

**4. వృత్తి చేత వేశ్యని గనక చెయ్యవలసిన చోట ద్రవ్యాకర్షణ చేస్తాను గాని మధురవాణికి దయాదాక్షిణ్యాలు సున్న అని తలిచారా?"**

మధురవాణి కరటక శాస్త్రితో ఈ మాటలు అనడంఆమె దయా దాక్షిణ్యాలకు ప్రత్యక్షర నిదర్శనం.. నాటకం చివర కరటక శాస్త్రిని జైలు నుంచీ,లుబ్ధావధానిని మరణ శిక్ష నుంచీ తప్పిస్తుంది. "ఆహా! ఏమి యోగ్యమైన మనిషి" అని రామప్పంతులు కూడా అనకుండా ఉండలేక పోతాడు

**5. గురువుల ఉపదేశం గురువులే మరువకూడదు.**

ఈనాడు మనం సమాజానికి బోధిస్తూన్నాము .చెప్పింది చేయాలి. చేసిందే చెప్పాలి . ఉల్లిపాయలు ఉపన్యాసం లాగా అది వినేవారికి మాత్రమే అనుకోకూడదు. చెప్పేవారిక్కూడానూ.చెప్పేవాళ్లకే ముందు.తర్వాత వినేవాళ్లకు.ఇలా గురువుల ఉపదేశం ముందు గురువుకే అని మధురవాణి చేత గురువుకు పాఠం చెప్పిస్తాడు గురజాడ.

**6. చెడనివారిని చెడగొట్టవద్దని మా అమ్మ చెప్పింది.**

మధురవాణి పలికిన మాటల్లో వీటిని సువర్ణాక్షరాలుగా పేర్కొనవచ్చు.ముందు మధురవాణి వాళ్ళ అమ్మ మంచి సంస్కారం కలదిగా మనకు అర్థం అవుతుంది. తల్లి చెప్పిన మాట విన్న అమ్మాయి మధురం. చెడని వారిని చెడగొట్టద్దు. అంటే మనం ఎలాగూ చెడిన జీవితం జీవిస్తున్నాము. బావున్నవాళ్లను ఎందుకు చెడగొట్టడం అని వాళ్ళ అమ్మచెప్పిన మాటను తూచా తప్పకుండ జీవితమంతా పాటిస్తుంది మధురం.

పెద్దలు చెడపకురా చెడేవు అన్నారు.మనం చెడినా పర్లేదు. ఇతరులు చెడకుండా బావుండాలి. అంతే కానీ మనం బావుంటే చాలు. ఇతరులేమైనా పర్వాలేదు అనేది మంచిది కాదు.మధురవాణి ద్వారా ఓ గొప్ప సందేశాత్మక మాటను పలికించిన ఘనుడు గురజాడ. చివరికి సౌజనరావు పంతులు కూడా 'ఎవరో కాలు జారిన సత్పురుషుడి పిల్లవై ఉంటావు 'అని అంటాడు.ఈ మాటని బట్టి బహుశా మధురవాణి వాళ్ళ నాన్న కూడా సత్పురుషుడేనేమో అనిపిస్తుంది.

**7. శ్రీకృష్ణుడు సానిదానితో కూడా స్నేహం కడతాడా అండీ.**

మధురం భగవద్గీతను చదివి మారతానని అంటుంది. శ్రీకృష్ణుడు ఎవరితోనైనా స్నేహం చేస్తాడు అని సౌజన్యరావు పంతులు అంటాడు.

## రామప్పంతులు :

### 1.నమ్మించోట చేస్తే మోసం, నమ్మంచోట చేస్తే లౌక్యవూను

లౌక్యానికి, మోసానికి కొత్త డెఫినిషన్. ఎవరైనా నమ్మితేనే కదా మోసం చేస్తుంటారు.నమ్మకుండా ఏ మనిషిని మోసం చెయ్యలేరు. ఎందుకిలా అయ్యిందని అడిగితే.. బాగా నమ్మాము.అందుకే మోసం చేశారని చెబుతుంటారు.ఇదే మోసాన్ని మనల్ని నమ్మని చోట చేస్తే లౌక్యం అని అంటాడు. రామప్పంతులు ద్వారా లౌక్యం నేర్చుకోవచ్చు.

**వెంకటేశం - మీ వల్ల నాకు వచ్చిందల్లా చుట్ట కాల్చడం ఒక్కటే!**

వెంకటేశం గురువు గిరీశం. గిరీశం చదువు చెప్పకుండా ఎప్పుడు చుట్టకాల్చడం ఒక్కటి నేర్పిస్తాడు.చదువు చెప్పడం రాని వాడేమి కాదు గిరీశం. బాగా చదువుకున్నవాడు. మంచి కవిత్వం రాస్తాడు.కానీ పాఠం మాత్రం చెప్పడు.
గురుశిష్యులిద్దరూ హాయిగా చుట్టకాలుస్తారు. ఇప్పుడు కాలం మారింది కాబట్టి చుట్ట ఒకటే కాదు మందు కూడా కలిసి తాగేస్తున్నారు.

**మహేశం : ఆర్నెళ్లకోమాటు పొస్తకం పట్టుకుంటే కొత్త శ్లోకాలు పాత శ్లోకాలు ఒక్కలాగకనపడతాయి**

కరటక శాస్త్రి శిష్యుడు మహేశం. ఆరు నెలలకు ఒకసారి కూడా పుస్తకం తెరవడు. చెప్పినవే చదివినా బుర్రకెక్కదు.అయోమయం.నేటివిద్యార్థులకుసాదృశ్యంమహేశం.పుస్తకంతెరిస్తే మొదలుకొసాఒక్కలాగే కనపడుతుంది.

## ముగింపు:

కన్యాశుల్కం తెలుగుజీవనాన్నీ, వాతావరణాన్నీ,మనుషుల శ్వాసనిశ్వాసాల్నీ, ఆంతరిక వ్యధల్నీ, భ్రష్టు పట్టిన మానవస్వభావాల్నీ ఆవిష్కరించిన మొదటి సాంఘిక నాటకం. ఆనాటి హేయమైన మానవనైజాలూ,జీవచ్ఛవాల్లాంటిబాలవితంతువులూ,సారామత్తులోఉండేబైరాగులూ,దొంగసాక్షులూ,వేశ్యలూ,లాయర్లూ,పోలీసులూ.. నాటి సంక్షుభిత సమాజ సమగ్ర స్వరూపాన్ని గురజాడ ఫొటో తీసి చూపించినట్లు మన ముందు పెట్టాడు.

నాటకం అప్పటి సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలచింది.చిన్న పిల్లల్ని ముసలివాళ్ళకిచ్చి పెళ్ళిచేయడం,వేశ్యావృత్తి హైన్యత, స్త్రీల దుస్థితి, పెద్ద మనుషులుగా చెలామణీ అయే కుహనా మేధావులు.ఈ నాటకంలో గురజాడ వాడిన భాష , సృష్టించిన పాత్రలు,సంభాషణలు,సన్నివేశ కల్పనలన్నీ కాలాతీతమే.గురజాడ తన కాలం కంటే ముందుగా నడచినవాడు.ముందు చూపు దార్శనికత కలవాడు.సజీవ మాటల్ని సజీవ పాత్రల్లో పోసి నేటికీ ప్రజల నాలుకల్లో ఉండేట్లు చేశాడు. తెగని కోర్టు కేసులు,హిపోక్రసీ ,ఆంగ్ల విద్య వ్యామోహం,సారా తాగుబోతులు..ఇలా అన్నీ కూడా ఎల్లకాలాల్లో ఉన్న సమస్యాత్మక విషయాలే.

## ఉపయుక్త గ్రంథ సూచిక :


1.అప్పారావు గురజాడ - కన్యా శుల్కం (నాటకం)- 2008 – విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ - హైదరబాద్
2.కె.వి.ఆర్ –కన్యాశుల్కం - టీకా టిప్పణి – 1991- వెలుగు ప్రచురణ-విజయనగరం
3.తిరుమల రావు సర్దేశాయి- కన్యా శుల్కం నాటక కళ -1994 విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ –హైదరబాద్
4.రాధ కృష్ణ మిక్కిలినేని-ఆంధ్ర నాటక రంగ చరిత్ర -2002- విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ - హైదరబాద్
5.వెంకట రమణ ముళ్ళపూడి - గిరీశం లెక్చర్లు -1975- నవోదయ పబ్లిషింగ్ హౌస్ - హైదరబాద్
6.కె.వి. రమణారెడ్డి - మహోదయం -1999- విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ - హైదరబాద్